క్లుప్తంగా

13న కల్యాణ మహోత్సవం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 13 న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

నరసింహ అరణ్యం సందర్శన


నరసింహ అరణ్యంను సందర్శించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, విద్యార్థులు

భువనగిరి రూరల్: వనదర్శిని కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, నవభారత్ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా గురువారం భువనగిరి మండలంలోని వడాయిగూడెం నరసింహ అరణ్యం, ఆంజనేయ అరణ్యంతో పాటు నర్సరీని సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లతో పాటు పట్టణంలోని జీనియస్ స్కూల్, రాయగిరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నారు. విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యతను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు వివరించారు. కార్యక్రమంలో వైటీడీఏ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజియా, భువనగిరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్‌నాయక్, నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్, యూత్ సభ్యులు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ఆత్మకూరు(ఎం): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుంచి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి. శ్రీనువాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద బస్టాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పంచారామ క్షేత్రాలకు నవంబర్ 10, 17, 24 తేదీల్లో సాయంత్రం ఆరు గంటలకు యాదగిరిగుట్ట బస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సులు బయలు దేరుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 9885103165, 7382835016 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని 25వ వార్డులో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరమణ, కాలేదు వినోద్, నాయకులు బచ్చు రాజేంద్రప్రసాద్, రఫీక్, సతీష్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి

భువనగిరిటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, భువనగిరి, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయులతో సర్వే చేయిస్తున్న కారణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఒక్క పూట సెలవు ఇవ్వడంతో విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట శివాని, వేముల నాగరాజు, కాసుల నరేష్, ఈర్ల రాహుల్, జగన్, శ్రీనివాస్, నరేందర్, పర్దీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ రద్దు చేస్తామని ప్రకటించాలి

రామన్నపేట : మండలంలో సిమెంట్ పరిశ్రమ రద్దు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించాలని ప్రజాపోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం సర్నేనిగూడెం, వెల్లంకి, సిరిపురం, ఇంద్రపాలనగరంలోని కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వెంకటేశం, సాయికుమార్, అంజయ్య, సా లయ్య, భిక్షం, తిరుమలేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండల కేంద్రంలోని అన్నెపువాడకు చెందిన కొణతం యాదయ్య ఇటీవల మృతి చెందాడు. మన మోత్కూరు స్వచ్ఛంద సేవా సంస్థ, వాట్సాప్ గ్రూపు దాతల సహకారంతో సేకరించిన రూ.20 వేలను, నిత్యావసర సరుకులను గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, బద్దం నాగార్జున్‌రెడ్డి, దబ్బెటి సోంబాబు, వెంకన్న, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కోమటి జనార్దన్, కనకయ్య, శ్రీనివాసరావు, నగేష్, కృష్ణ, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

● మున్నాళ్ల ముచ్చటేనా..!



ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ మున్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయిందనే చర్చ జోరుగా సాగుతోంది. కేసుల తీవ్రత పెరగడంతో జిల్లాలోని బీబీనగర్, ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్లను ఇటీవల అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో భాగంగా ఆత్మకూరు (ఎం) పోలీస్ స్టేషన్‌కు సీఐ స్థాయి అధికారిగా సాలోమన్‌రాజును నియమించడంతో ఆయన అక్టోబర్ 9న బాధ్యతలు స్వీకరించారు. నెల రోజుల పాటు స్టేషన్‌లో విధులు నిర్వహించిన సాలోమన్‌రాజును ఇటీవల సైఫాబాద్ కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ చేసిన తర్వాత సీఐ స్థాయి అధికారితో స్టేషన్‌లో సుమారు 60 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐతో పాటు 30 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడం..స్టేషన్‌లో సరైన వసతులు కల్పించకపోవడం.. పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసిన నెల రోజుల వ్యవధిలోనే సీఐని బదిలీ చేయడంతో పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ రద్దయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

ప్రజలను భాగస్వాములు చేయాలి

● అదనపు కలెక్టర్ గంగాధర్

చౌటుప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో ప్రజలను పూర్తిస్థాయిలో భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ స్టిక్కర్ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, ఎన్యుమరేటర్లతో మాట్లాడారు. సర్వే పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారా, లేక అయిష్టాన్ని వ్యక్తం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వే ఫార్మాట్‌లోని వివరాలు సేకరించాలని సూచించారు. ఎన్యుమరేటర్ల సర్వే తీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. తప్పులను, పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమగ్రంగా వివరాలు సేకరించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి పలువురు అధికారులు తదితరులున్నారు.


చౌటుప్పల్‌లో స్టిక్కర్లు అంటించే ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

సర్వేకు సహకరించాలి

చౌటుప్పల్ రూరల్: సమగ్ర కుటుంబ సర్వేకు చేస్తున్న ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని చిన్నకొండూర్‌లో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 9న సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యుమరేటర్లు న మోదు చేస్తారన్నారు. ఎన్యుమరేటర్లు అడిగే వివరాలను ప్రజలు అందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

గుండాల : సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సూపర్‌వైజర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్ అన్నారు. గురువారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో సర్వేను తీరును పరిశీలించాచరు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి, ఉపాధ్యాయురాలు సావిత్రి, సురేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా గురువారం ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే స్టిక్కర్లను అతికించారు. పలు గ్రామాల్లో ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పర్యటించి సర్వే తీరును పరిశీలించారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే గురువారం కొనసాగింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికించారు. సర్వే తీరును ఎంపీఎస్ఐఓ శారద పరిశీలించి ఎన్యుమరేటర్లు పలు సూచనలు చేశారు.


చౌటుప్పల్ రూరల్ : చిన్నకొండూర్‌లో సర్వే తీరును పరిశీలిస్తున్న సీఈఓ శోభారాణి


గుండాల : మాసాన్‌పల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్


భూదాన్‌పోచంపల్లి : సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లు

బీఆర్ఎస్ పాపాలను కడిగే ప్రయత్నం చేస్తున్నాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు చేసిన పాపాలను కడిగే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు మంత్రులు కంకణబద్దులయ్యారన్నారు. మాజీమంత్రి అనుచరులకే కాంట్రాక్టర్లు రావడం వల్లనే ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలు పూర్తికాలేదని ఆరోపించారు. వలిగొండ మండలం సంగెం గ్రామానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలకాని కోరారు. ఆయనవెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పూస బాలకిషన్, గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల క్రిష్ణగౌడ్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ రెహాన్, అప్పం లక్ష్మీనర్సు, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గాదె శోభారాణి, మదూరి జ్యోతి, అయ్యాడపు నర్సిరెడ్డి, సాల్వేరు లింగం, ఎండీ జమీరొద్దీన్, అక్రం, గురుకు శివ, నోముల ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

గుండాల : ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్‌తో మండలంలో ఉన్న కుంటలను, చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా మిగిలి పోయిన కాల్వ పనులను పూర్తి చేయాలన్నారు. రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌కు సరిపడా నిధులు మంజూరు చేసి ఆలేరు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో బద్దుల శ్రీను ,జిల్లా కార్యవర్గ సభ్యుడు హరిశ్చంద్ర, రామచంద్రయ్య కొమురయ్య, మోహన్‌రెడ్డి, వెంకన్న, ముఠా మేస్త్రి, స్వామి, భిక్షం, చంద్రయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి

రామన్నపేట: అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కందుల హన్మంత్, గాదె నరేందర్ అన్నారు. గురువారం కుమ్మరివాడ కల్వర్టు వద్ద అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లెనిన్, బాలరాజు, సత్యం, వెంకటేశ్వర్లు, ప్రతాప్, రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేత పథకాలను పునః ప్రారంభించాలి

భువనగిరిటౌన్ : చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడే త్రిఫ్ట్, నూలుపై గతంలో ఉన్న సబ్సిడీ పథకాలను ప్రభుత్వం పునః ప్రారంభించాలని వృత్తి దారుల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, గంజి రామచంద్రం, బోడ అంజనేయులు పాల్గొన్నారు.

ఆలిండియా యాదవ మహా సభ జిల్లా ఉపాధ్యక్షుడిగా శివాజీ

భూదాన్‌పోచంపల్లి : ఆలిండియా యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన శెట్టి శివాజీని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యంయాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండబోయిన ఆయోధ్య గురువారం నియామకపత్రాన్ని అందజేశారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

గుండాల : మండలంలోని వంగాల, పెద్దపడిశాల, బండకొత్తపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏపీఎం అంజయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు కొమురయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఈ నెల 10న నిర్వహించబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలు తరలిరావాలని పలువురు దళిత నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగారం అంజయ్య, బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన, బర్రె జహాంగీర్, కర్తల శ్రీనివాస్, రామకృష్ణ మాదిగ, వీరపాక నరసింహ, కృష్ణ, ఇటుకల దేవేందర్, దర్గాయి హరిప్రసాద్, కోట రమేష్, బందారి శివశంకర్, సిల్వర్ రమేష్, భిక్షపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఈ నెల 10న భువనగిరిలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై సమ్మేళనంలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

భువనగిరి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ఫలితంగానే పట్టణంలో ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్స్‌కు విద్యుత్ లైన్ షిఫ్ట్ చేశారని హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆ పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, అంజనేయులు, అజీమోద్దీన్, భిక్షపతి, సుభాష్, గోపాల్, రమేష్, రఘునాథ్, బబ్లూ, అమర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి


మోత్కూరు : కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

మోత్కూరు : ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ డిమాండ్ చేశారు. మోత్కూరు, మార్కెట్ ఆవరణలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులను వారు పరిశీలించారు. 20 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు కాంటాలు ప్రారంభించక పోవడం సిగ్గు చేటన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేయక పోవడంతో రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు కొండా సోంమల్లు, బయ్యని పిచ్చయ్య, మర్రి అనిల్‌కుమార్, విద్యాసాగర్, బద్దం సంజీవరెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

గుండాల : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి పది రోజులు గడుస్తున్నా తూకాలను వేగవంతం చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రాజు, భిక్షం, బాలయ్య, అబ్బయ్య, రైతులు కృష్ణ, ఎల్లయ్య, యాదమ్మ, శ్రీను, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో కేంద్ర బృందం పర్యటన

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురం, కూరెల్ల గ్రామాల్లో నేషనల్ లెవల్ మానిటరింగ్ సభ్యులు అర్జున్, సుహాస్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆసరా పింఛన్లు, కేంద్ర ప్రభుత్వ సాయంతో రుణాలు పొందుతున్న మహిళల ఆర్థిక పురోగాభివృద్ధి, గ్రామ పంచాయతీ పనులు పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాల్లో గ్రామస్తులతో సమావేశమయ్యారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ మానిటరింగ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, జిల్లా ఏపీఎం పాశికంటి మల్లేశం, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ రమేష్, ఏపీఎం పక్కీరయ్య, సీసీ లోడి భాస్కర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, టీఏలు యాదిరెడ్డి, శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్ పాల్గొన్నారు.


పల్లె ప్రకృతి వనం పరిశీలిస్తున్న కేంద్ర బృందం

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి అన్నారు. గురువారం మండలంలోని సాయినగర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వం అందజేశారు. బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రిక్కి, శివచంద్రం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి

భువనగిరి రూరల్ : యాసంగిలో ఆరుతడి పంటలలు సాగు చేసుకోవాలని జిల్లా ఉద్యానవన, పట్టు శాఖ అధికారి సుభాషిణి అన్నారు.మండలంలోని అనాజీపురం రైతు వేదిక లో జిల్లాఏరువాక కేంద్రం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సంయుక్తంగా ఆరుతడి పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మాధవి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజా రాణి, వ్యవసాయాధికారి మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీశైలం, లావణ్య , సతీష్, మల్లేష్, మల్లేషమ్, చంద్రయ్య, కంచి మల్లయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, నాగయ్య, ఇస్కో ప్రతినిధులు సాయికృష్ణ, డాక్టర్ అన్వేష, గర్జా హరీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

సంస్థాన్‌నారాయణ పురం:ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం 8వ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అమరులైన పార్టీ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూసీ సుందరీకరణ వెనుక పెద్దల ప్రయోజనం దాగి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. మహసభలో నాయకులు జీ.శ్రీనివాసచారి, తుమ్మల నర్సిరెడ్డి, కొండమడుగు నరసింహ, జక్కిడి నర్సిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాసరెడ్డి, దొంతగోని పెద్దులు, అయితరాజు గాలయ్య, మల్లెపల్లి లలిత, పిట్ట రాములు, చింతకాయల నరసింహ, ముత్యాలు, లాలయ్య, అమరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూసీకి పూర్వవైభవం తేవడమే లక్ష్యం

వలిగొండ : మూసీ నదికి పూర్వవైభవం తేవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంగెం వద్ద సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి మూసీ తీర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. మూసీ ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శించడం తగదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రలో ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, అనిల్‌కుమార్ రెడ్డి

ఏర్పాట్ల పరిశీలన

వలిగొండ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఏర్పాట్లను గురువారం పలువురు అధికారులు పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో భువనగిరికి మహర్దశ

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భువనగిరికి మహర్దశ వచ్చిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలో చేపట్టిన నూతన విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భువనగిరి సుందరీకరణ, ఆధునీకరణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కొన్ని దశాబ్దాలుగా పట్టణంలోని పహాడీనగర్, తాతానగర్, అవాస ప్రాంతాల్లోని ఇళ్ల మీదుగా వెళ్తున్న 33, 11 కేవీ విద్యుత్ లైన్ సమస్య తొలగిపోనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు తన చేతుల్లో లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బెండ లాల్‌రాజు, సోమయ్య, కూర వెంకటేశం, మజహర్, సత్యనారాయణ, ఎజాజ్, బర్రె జహంగీర్, శ్రీనివాస్, లయిఖ్ అహ్మద్, నర్సింహాచారి, అవైస్‌చిస్తీ, బెండ శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.


విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

మూసీ పునరుజ్జీవం ప్రణాళికను తెలపాలి

– ముఖ్యమంత్రికి సీపీఎం బహిరంగ లేఖ

భువనగిరిటౌన్: ప్రభుత్వం చేపడుతున్న మూసీ పునరుజ్జీవంను స్వాగతిస్తున్నామని, దీనిపై స్వయం నిర్ణయం కాకుండా అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికను తెలపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన గురువారం బహిరంగ లేఖ రాశారు. మూసీ పునరుజ్జీవంపై ఉమ్మడి జిల్లాలో చేపట్టబోయే చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మూసీ పరీవాహక ప్రాంతాన్ని స్పెషల్ జోన్‌గా ప్రకటించాలన్నారు. ఎలాంటి ట్రీట్‌మెంట్ చేయకుండా రసాయన వ్యర్థాలను మూసీ నదిలోకి వదులుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో వర్గపోరు

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి, సింగిల్‌విండో చైర్మన్ మధ్య వివాదం
● బహిరంగంగా దూషించుకున్న నాయకులు

మోత్కూరు: మోత్కూరులో అధికార కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారా స్థాయికి చేరింది. గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అతిథి గృహం పునఃప్రారంభోత్సవానికి విచ్చేయగా.. అంతకు ముందు నాయకుల మధ్య గ్రూపు వార్ రచ్చకెక్కింది. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణకు, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ అయిన పేలపూడి వెంకటేశ్వర్లు మధ్య వివాదం రాజుకుంది. పార్టీని నమ్ముకుని పని చేశామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కొందరు నాయకులు కాంగ్రెస్ చేరి ఆధిపత్యం చేస్తున్నారని సత్యనారాయణ రుసరుసలాడారు. దీంతో సత్యనారాయణ, వెంకటేశ్వర్లు మధ్య మాట, మాట పెరిగింది. అక్కడే ఉన్న మిగతా నాయకులు తీవ్ర స్థాయిలో దూషించుకున్నారు. అదే సమయంలో ఎమ్మెల్యే కాన్వాయ్ రావడంతో గొడవ పడుతున్న నాయకులంతా నిశ్శబ్దమయ్యారు. ఇప్పటికే గ్రూపుల మధ్య పంచాయతీ ఎమ్మెల్యే సామేల్ వద్దకు వెళ్లగా నాయకులంతా విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని చెప్పినప్పటికీ వర్గ పోరు రోజుకింత ముదురుతుందే తప్పా తగ్గడం లేదు.

అతిథి గృహం ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని రూ.10 లక్షల వ్యయంతో మరమ్మతులు చేసిన అతిథి గృహాన్ని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిథి గృహానికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

హైటెన్షన్ విద్యుత్ స్తంభాల కోసం మార్కింగ్

● భూమి పోతుందని ఆందోళన చెందుతున్న రైతులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం బ్రిడ్జి వద్ద హైటెన్షన్ విద్యుత్ స్తంభాల కోసం అధికారులు గురువారం మార్కింగ్ వేశారు. ఇప్పటికే రీజినల్ రింగ్ రోడ్డు, గ్యాస్ పైప్‌లైన్ కోసం భూములు కోల్పోతుండడం, మళ్లీ ఇప్పుడు హైటెన్షన్ విద్యుత్ స్తంభాల కోసం మార్కింగ్ వేయడంతో ఎంత భూమి పోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

భువనగిరి : పట్టణంలో ఈ నెల 9న నిర్వహించనున్న సదర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, సురేష్, చిరంజీవి, మల్లేష్, పాండు పాల్గొన్నారు.

పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్‌గా ఉమామహేశ్వరం

మోత్కూర్: మోత్కూరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్‌గా ఉమామహేశ్వరంను నియమిస్తూ మదర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పాల సేకరణలో వాస్తవ పాల పరిమాణాలను అధికంగా నమోదు చేయడంతో మేనేజర్ ఎల్లయ్య, సూపర్‌వైజర్ చంద్రయ్యను సస్పెండ్ చేశారు. మల్లేపల్లి కేంద్రంలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరంను మోత్కూర్ కేంద్రం మేనేజర్‌గా నియమించారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్షం కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జనార్దన్, వెంకటేష్, శేఖర్, సలీం, అడివయ్య, సహదేవ్, గంగేష్, సత్యం, అశోక్ పాల్గొన్నారు.